కుమ్మరి చెరువు ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపిడిఒ భారతి తెలిపారు. సీతానగరంలోని కుమ్మరి చెరువు ఆక్రమణకు గురికావడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శెట్టిబలిజపేట వాసులు తహశీల్దారు, ఎంపిడిఒలకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని కుమ్మరి చెరువును కొందరు దొంగ రిజిస్ట్రేషన్ ద్వారా ఆక్రమించి, చెరువు చుట్టూ పక్కా భవనాలను, వాణిజ్య దుకాణాలను నిర్మించి అద్దెకు ఇస్తూ వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ ఆక్రమణల కారణంగా, వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువు పూర్తిగా నిండిపోయి, దాన్ని ఆనుకుని ఉన్న శెట్టిబలిజ పేట సైతం జలమయం అవుతోందని తెలిపారు.

పది విద్యార్థులకు పరీక్షే...

- ఉత్తీర్ణతకు వంద రోజుల కార్యాచరణ
- అడాప్షన్ ఆఫీసర్ల పర్యవేక్షణ
- రెండో శనివారం, ఆదివారం సెలవులు రద్దు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మార్చి పదో తేదీ వరకు విద్యాశాఖ నిర్వహించ తలపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రారంభ దశలోనే ప్రకంపనలు పుట్టిస్తోంది. టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణతను పెంచుకునే క్రమంలో చదువులో వెనుకబడిన విద్యార్థులు (రైజింగ్ స్టార్స్) మంచి మార్కులను/గ్రేడులు సాధించడానికి, ఇప్పటికే ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు (షైనింగ్ స్టార్స్) 600/600 మార్కులను వీలైనంత ఎక్కువమంది సాధించేలా ప్రోత్సహించడానికి వంద రోజుల కార్యాచరణను అమలు చేస్తున్నారు. ఆ మేరకు అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షార్థులకు ఉదయం 8 నుంచి 9 గంటల వరకూ ప్రత్యేక తరగతులు, రెగ్యులర్ తరగతులు ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకూ సంబంధిత సబ్జెక్టుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోజువారీ నిర్వహించే ఈ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కులను లీప్ యాప్‌లో నమోదు చేయడం, జవాబు పత్రాలను భద్రపర్చడం ద్వారా బాలబాలికల ప్రతిభను పర్యవేక్షించడం, వెనుకబడిన వారికి మరింతగా బోధించడం వంటివి చేస్తారు. ఇలా చేయడం ద్వారా టెన్త్ పరీక్షల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను పొందాలన్నది విద్యా శాఖ లక్ష్యంగా ఉంది. దీనికి అనుగుణంగానే అన్ని జిల్లాల్లో ఈ నెల 6 నుంచి మార్చి 10వ తేదీ వరకూ ప్రత్యేక తరగతులు అమలయ్యేలా 100 రోజుల కార్యాచరణను నిర్దేశించారు. విద్యాశాఖ డైరెక్టర్ సూచనల మేరకు జిల్లాలోని 204 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 100 రోజుల కార్యాచరణ నిర్దేశిత షెడ్యూలు ప్రకారం అమల వుతున్నదీ, లేనిదీ పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో వివిధ శాఖల మండలస్థాయి అధికారులను దత్తత అధికారులు (అడాప్షన్ ఆఫీసర్లు)గా నియమించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వారీగా నియమించడానికి వీలున్న రెవెన్యూ, పశు సంవర్ధకశాఖ, గ్రామీణ నీటిసరఫరా, తదితర శాఖల నుంచి మండల స్థాయి అధికారులను నియమించారు. మార్చి నెల రెండో వారం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానుండగా, అప్పటివరకూ హైస్కూళ్లలో రెండో శనివారం సెలవులు, ఆదివారం సెలవులతో సహా ప్రత్యేక తరగతులు నిర్ణీత షెడ్యూలు ప్రకారం జరిగేలా పర్యవేక్షించడం అడాప్షన్ ఆఫీసర్ల బాధ్యతగా ఉంటుంది. సెలవులు లేకపోవడంతో ప్రతి రోజూ పరీక్షలు నిర్వహించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యే అవకాశం లేకపోలేదు. జిల్లాలో ఈ ఏడాది టెన్త్ పరీక్షలు రాసేందుకు ప్రభుత్వ పాఠశాలల నుంచి 13,083 మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. పరీక్ష ఫీజు చెల్లింపునకు ఇంకా గడువు ఉన్నందున పరీక్షార్థుల సంఖ్యలో కొద్దిపాటి మార్పులుంటాయి. సెలవు రోజుల్లో సైతం నిర్వహించే ప్రత్యేక తరగతులను విద్యార్థులు నూరుశాతం విజయవంతంగా వినియోగించుకునేందుకు ఈ 100 రోజులలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. గతంలోను టెన్త్ పరీక్షార్థులకు వంద రోజుల కార్యాచరణను అమలు చేసినప్పటికీ ఇప్పటి మాదిరిగా ఇతర శాఖల నుంచి అడాప్షన్ ఆఫీసర్లను పర్యవేక్షకులుగా నియమించలేదు. బోధనా కార్యక్రమాలు, పాఠ్యాంశాలు, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలతో పరిచయం లేని ఇతరశాఖల అడాప్షన్ ఆఫీసర్లను నియమించడంతో ఎటువంటి ఫలితాలు రానున్నాయో వేచి చూడాల్సి ఉంది.

204 మంది అడాప్షన్ ఆఫీసర్లు

జిల్లాలో 204 మందితో అడాప్షన్ ఆఫీసర్ల నియామకం చేపట్టాము. క్షేత్రస్థాయిలో వందరోజుల కార్యాచరణ విజయవంతం కావడానికి అందుబాటులో ఉండే ఇతరశాఖల అధికారులకు పర్యవేక్షణ అప్పగించాము. మార్చి 10వ తేదీ వరకు ఈ యాక్షన్ ప్లాన్ అమలవుతోంది. రెండో శనివారం, ఆదివారాలు తరగతులు ఉంటాయి. సంక్రాంతి, హోలీ, క్రిస్మస్ పండుగల సెలవులు ఇస్తున్నాము.

- కె.వాసుదేవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి.

కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్వీర్యం తగదు

ప్రజాశక్తి రాజమహేంద్రవరం సిటీ

ఎన్‌డిఎ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీరం చేస్తోందని, దీనిలో భాగంగానే భీమా రంగంలో విదేశీ పెట్టుబడులను పెంచేస్తోందని ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం డిసెంబర్ 12న శుక్రవారం బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని వంద శాతం పెంచడం, బీమా చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం తెలపడంతో సహా అనేక పెట్టుబడి కార్పొరేట్ సంస్థలకు పచ్చ జెండా వేస్తూ ఆమోదం తెలిపిందని విమర్శించారు. 1999 ఐఆర్‌డిఎ బిల్లు ఆమోదంతో బీమా రంగంలోకి ప్రయివేటీకరణ మొదలైందన్నారు. విదేశీ భాగస్వామ్యంతో కూడిన ప్రవేటు బీమా కంపెనీలు జీవిత, సాధారణ భీమా రంగంలోకి ప్రవేశించి పని చేస్తున్నాయన్నారు. ఈ కంపెనీలు తమ వ్యాపార లావాదేవీలు జరపడానికి మూలధనం ఎప్పుడూ ఆటంకం కలగలేదన్నారు. వాస్తవానికి మూలధనంలో ఎఫ్‌డిఐ కేవలం 32 శాతం ఉంటే దానిని వందశాతం పెంచి భారత దేశంలో విదేశీ మూలధనానికి వంద శాతం పెంచుతూ, పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం మంచి పరిణామం కాదన్నారు. ఇది భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే కాక దేశ బీమా వ్యవస్థను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.

తెలుగు స్ఫూర్తి ప్రదాతల విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కడియం

ఘన చరిత్ర కలిగిన తెలుగు భాషను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కడియం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన స్ఫూర్తి ప్రదాతల విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం వెలుగుబంటి రామచంద్రరావు చారిటబుల్ ట్రస్ట్, షిరిడీ సాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి వేంకట కవులుగా పేరుగాంచిన చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి, దివాకర్ల తిరుపతి శాస్త్రి, స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన తొలి ఆంధ్ర మహిళ దువ్వూరి సుబ్బమ్మ విగ్రహాలను మంత్రి కందుల దుర్గేష్, ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి బుద్ధ ప్రసాద్, ఎంఎల్‌సి సోము వీర్రాజు, తెలుగు విశ్వవిద్యాలయం విసి డి.మునిరత్నం నాయుడు ఆవిష్కరించారు. విగ్రహాలను సమకూర్చిన శ్రీరామదాసు పేపర్ బోర్డ్ వారిని, పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పల్ల వీర సత్యనారాయణ మూర్తి, పల్ల సుబ్రహ్మణ్యం, పల్ల గణపతి సోదరులను ఘనంగా సత్కరించారు. దేశభాంధవి దువ్వూరి సుబ్బమ్మ అవార్డును ఆమె మనవరాలు ప్రముఖ సంఘ సేవకురాలు దువ్వూరి రాజ్యలక్ష్మికి, మహాకవి చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి అవార్డును ప్రముఖ హాస్యావధాని శంకర్ నారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని, తోరాటి వసంతరావు, దేవరపు నీలకంఠరావు, అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, స్థానిక పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డులు అందజేస్తున్న మంత్రి దుర్గేష్, ఎంఎల్‌శ్రీ గోరంట్ల

మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణపై వైసిపి ర్యాలీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వబోమని వైసిపి నాయకులు స్పష్టం చేశారు. బొమ్మూరులోని పార్టీ జిల్లా కార్యాలయం నుంచి కోటి సంతకాల పత్రాలను కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టారు. ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. బొమ్మూరు నుంచి కోటిపల్లి బస్టాండ్ మీదుగా రైల్ కమ్ రోడ్డు బ్రిడ్జిపై కొవ్వూరు వరకూ భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ మంత్రి తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎంఎల్‌ఎలు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు, శ్రీనివాస్ నాయుడు, నాయకులు డాక్టర్ గూడూరు శ్రీనివాస్, రౌతు సూర్యప్రకాష్ రావు, మేడపాటి షర్మిల రెడ్డి, ఆకుల వీర్రాజు, మేడా గురుదత్, గోందేశీ శ్రీనివాస నక్కా రాజబాబు, నక్కా నగేష్, గిరజాల బాబు, మింది నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీలో పాల్గొన్న వైసిపి నాయకులు

పనులను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ వెంకటరాజు

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి -గోపాలపురం

నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సోమవారం గోపాలపురంలో పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ముందుగా రూ.50 లక్షల నిధులతో నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ చివరి దశలో పనులను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక రామాలయం వద్ద డ్రైనేజ్ పనులను పరిశీలించారు. అనంతరం ఎంఎల్‌శ్రీ వెంకటరాజు మాట్లాడారు. పేదవారికి కడుపు నింపేందుకు టిడిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు తిరిగి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పనులు చివరి దశలో ఉన్నాయని సంక్రాంతికి సమయానికి అన్న క్యాంటీన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు, ఆర్‌డబయెస్ డిఇఇ ఎన్.పార్వతి, ఎఇఇ బంగారయ్య, ఈలి శరత్ బాబు, రొంగల సత్యనారాయణ, జ్యేష్ట శ్రీధర్, పడమటి శ్రీనివాస్, భూరెడ్డి వాసు, కందుల నారాయణరావు, కె.ప్రసాద్ బాబు, కొడవటి చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి రాజానగరం, చాగల్లు, నిడదవోలు

ఈ నెల 31 నుంచి విశాఖపట్నంలో నిర్వహించే సిఐటియు 18వ మహా సభలను జయప్రదం చెయ్యాలని సంఘం జిల్లా కార్యదర్శి వివిఎస్.పూర్ణిమరాజు పిలుపునిచ్చారు. రాజానగరం మండలం దివాన్‌చెరువు పంచాయితీలో సోమవారం పారిశుధ్య కార్మికుల సమావేశం అక్కిరెడ్డి గణపతి అధ్యక్షతన నిర్వహించారు. పూర్ణిమరాజు జెండా ఎగుర వేసి మాట్లాడారు. మహాసభను జయప్రదం చెయ్యాలని పిలుపు నిచ్చారు. గాలింకి లాజర్, తాళ్లపూడి మంగ, సతీష్, వసంతా, గౌరి, విజయ్, బ్రహ్మారాజు పాల్గొన్నారు.

చాగల్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్ బాబు ఆధ్వర్యాన స్థానిక బేవరేజ్ లిక్కర్ డిపో వద్ద చింతలపూడి నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. దొంగ నారాయణమూర్తి, చింతలపూడి శ్రీను, పట్వాల పోసియ్య, వీరవెల్లి లక్ష్మణరావు, కందుకూరి నాగేశ్వరరావు, శీలబోయిన సత్యనారాయణ, జుత్తిగ శ్రీను, ఈడ్పుగంటి ప్రసాద్, ఏలూరి రాజ్ కుమార్, ప్రత్తిపాటి రాంబాబు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద విజయ్ కుమారి పాల్గొన్నారు.

నిడదవోలులో పతాకావిష్కరణ చేసిన కార్మికులు

నిడదవోలు నవోదయ విజయ దుర్గా గ్యాస్ వర్కర్స్ యూనియన్, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వల రాంబాబు, గంటి కృష్ణ, డి.దయామణి, ఉస్మాన్ రసూల్, యర్రా శ్రీను, టి.చిరంజీవి, సాయి, రమణ, ధనాల సుబ్రహ్మణ్యం, నారాయణ, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చాగల్లులో..

రాజానగరంలో..

21న జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ జిల్లాలో ఈ నెల 21 పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు డిఆర్‌ఒ టి.సీతారామ్మూర్తి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ ఒక విడత పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరావు, డిసిహెచ్‌ఎస్ డాక్టర పి.పద్మ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం మండలంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకరించాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.దుర్గామహేశ్వరరావు కోరారు. సోమవారం తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో వైద్యాధికారి మాట్లాడారు. తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఒ ఆంజనేయ శర్మ, ఎంఇఒ సక్సేనా రాజు, సిహెచ్‌ఒ సుబ్రహ్మణ్యం, ఎంపిహెచ్‌ఎస్ శ్రీరామ్మూర్తి, మేరీ రత్నకుమారి పాల్గొన్నారు.

నల్లజర్ల ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లజర్ల, పోతవరం వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ సిహెచ్.శైలజ పిలుపునిచ్చారు. ఇదే విషయమై సోమవారం మండల టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎవివిఎస్.సత్యనారాయణ నేతృత్వంలో నిర్వహించారు. నల్లజర్ల, పోతవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో అన్ని గ్రామాల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమ వివరాల నివేదికను సంబంధింత అధికారులు అందరికీ వివరించారు.

ప్రణాళికాబద్ధంగా నిడదవోలు అభివృద్ధి

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

ప్రణాళికాబద్ధంగా నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. సోమవారం నిడదవోలు మండలం సమిశ్రగూడెం మండల కార్యాలయంలో స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి, నియోజకవర్గ అభివృద్ధిపై అధ్యయనం చేసి అమలు చేసేందుకు ఇదొక చక్కని వేదికగా ఉపకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని నియోజకవర్గాలకు ఇదొక నమూనాగా మారాలని టీముకు సూచించారు. విజన్ అమలు లక్ష్యంగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

ఆరో రోజు టెట్ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్-2025) ఆరవ రోజు సోమవారం ప్రశాంతంగా జరిగిందని డిఇఒ కంది వాసుదేవరావు తెలిపారు. స్థానిక లూథర్‌గిరిలోని రాజీవ్ గాంధీ గ్రూప్ అఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఇయాన్ డిజిటల్ జోన్ సెంటర్‌లో సోమవారం ఒకే షిఫ్ట్‌లో 343 మందికిగాను 332 మంది హాజరయ్యారని, 11 మంది గైర్హాజర్ అయ్యారని డిఇఒ తెలిపారు.

కొత్తపల్లి రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశకి-పెరవలి

జాతీయ రహదారి నుంచి పెరవలి కొత్తపల్లి అగ్రహారం మీదుగా కాపవరం రహదారి నిర్మాణ పనులను కుటమి నాయకులు సోమవారం పరిశీలించారు. రూ.కోటి 50 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మిస్తున్న రోడ్డును తారు రోడ్డుగా వేస్తున్నారని తెలిపారు. ఎంతోకాలంగా అభివృద్ధికి నోచుకోక మూడు గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మంత్రి దుర్గేష్ చొరవతో నూతన రోడ్డు నిర్మాణానికి గ్రాంట్ మంజూరు చేశారన్నారు.

నూతన పాలక వర్గాలతో మంత్రి దుర్గేష్, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి

కార్టూ'నిజం'



సమస్యలపై సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లా సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లో బేసిక్ వేతనం రూ.44,570కు పెంచాలని, విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రఘునాథ్, కార్యదర్శి ఎస్.రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద సిఆర్‌ఎంటిల ఆత్మగౌరవ దీక్షను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర సిఆర్‌ఎంటి యూనియన్ ఫొరం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద, విజయవాడలో 22న ఆత్మగౌరవ దీక్ష చేపట్టే డిమాండ్ల సాధనకు సమైక్యంగా పోరాడుతున్నామన్నారు. అదనపు పని భారం తగ్గించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్, రవాణా ఛార్జీలు, డిఎస్‌సిలో వెయిటేజ్ ఇవ్వాలని, ఫేషియల్ అటెండెన్స్ అన్ని పాఠశాలలో వేసే విధంగా అవకాశం కల్పించాలని, ప్రమాదవశాస్తూ మరణించిన ఉద్యోగులకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్‌ఒ టి.సీతారామమూర్తికి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఆర్.పూసలరావు, ఉపాధ్యక్షుడు కె.ప్రసాద్, గౌరవాధ్యక్షుడు జయంతి శాస్త్రి, జి.వెంకటరత్నం, కోశాధికారి ఇందిర, సహాయ కోశాధికారి ప్రియదర్శిని, మహిళా అధ్యక్షురాలు సురేంద్ర కుమారి, సభ్యులు వెంకట్, చినబాబు, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద దీక్షలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

బాల్యవివాహ నిషేధ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కడియం

బాల్యవివాహ నిషేధ చట్టంపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం రక్షణాధికారి జి.క్రాంతిలాల్ అవగాహన కల్పించారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కడియపులంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతిలాల్ మాట్లాడుతూ బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన వ్యతిరేక చట్టం గురించి వివరించారు. బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు జరుగుతున్నట్టు తెలిస్తే 1098, 100, 112 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ ఎల్‌ఎడిసి టి.మహేష్ మాట్లాడారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ ఎల్‌ఎడిసి జి.ఉదయ్ కుమార్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు, అన్నందేవుల సూర్యచంద్రరావు, యండమూరి శ్రీనివాసరావు, పళ్ల వెంకటగిరి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఆర్.హిమ శైలజ, హెచ్‌ఎం కె.జయలక్ష్మి పాల్గొన్నారు.

ఆలయాల నూతన కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కడియం

కడియం భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వర స్వామి, జనార్ధన స్వామి ఆలయాల నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తోరాటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కవికొండల శ్రీనివాస్, గారపాటి తాతబ్బాయి, వెన్నపు నారాయణరావు, నీలగిరి సత్యనారాయణ, గుత్తుల పద్మదుర్గ, నందం భవాని, నరమామిడి పుష్పావతి, మద్దూరి నాగలక్ష్మి, కంపసత్తి సత్యవేణి, గొర్రెల వెంకట రామలక్ష్మి, జనార్ధన స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా కేతా వరలక్ష్మి, సభ్యులుగా చల్లా మురళీకృష్ణ, దేవవరపు నీలకంఠరావు, దోనేపూడి బ్రహ్మాజీ, ఉప్పులూరి వీరవేణి, గెద్దాడ లక్ష్మి, సింగనపూడి కామాక్షి, కవిటపు దుర్గాప్రసాద్, నంబూరి సత్యనారాయణతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ వి.విరమణ, సొసైటీ చైర్మన్ వెలుగుబంటి పాల్గొన్నారు.

5 జి ఫోన్‌లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ నల్లమిల్లి

5జి మొబైల్స్ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి-అనపర్తి బిక్కవోలు

అంగన్‌వాడీ సూపర్‌వైజర్స్, టీచర్స్‌కు మంజూరైన 5జి మొబైల్స్ పంపిణీ కార్యక్రమాన్ని అనపర్తి ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి అంగన్‌వాడీ కేంద్రాల్లో అటెండెన్స్ నమోదు, ఫీల్డ్ సర్వే, స్టాక్స్ ఆన్‌లైన్ చేయడం కోసం 5జి మొబైల్స్ మంజూరయ్యాయని తెలిపారు.

ఘనంగా ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఎస్‌కెఆర్ డిగ్రీ కళాశాలలో ఇఇ ఎన్.శామ్యూల్ ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ పొదుపు గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్రీనివాస్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, జూనియర్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

గోకవరం పంచాయతీ కార్యదర్శిగా సూరిబాబు

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ కార్యదర్శిగా వై.సూరిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎం.గోవింద్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్గంపేట మండలం మర్రిపాక పంచాయతీ నుంచి బదిలీపై గోకవరం వచ్చినట్లు తెలిపారు. డ్రైన్లు, రోడ్లు, తాగునీరు, వీధి లైట్లు, శానిటేషన్, ఇంటి పన్నులు, వాటర్ టాక్స్‌లపై దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు.

చింతలూరు కాలువ పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నుంచి వెదురుమూడి వెళ్ళే పంట కాలువ పరిశుభ్రతకు చర్యలు చేపట్టినట్లు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో రైతులతో కలిసి సోమవారం పనులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. తన సొంత నిధులతో భారీ ప్రొక్లెయిన్ ఏర్పాటుచేసి పంట కాలువలోని గుర్రపు డెక్క, తూడు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపులు పూర్తిస్థాయిలో చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ రబీ సాగుకు పంట కాలువలు పరిశుభ్రత కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా సాగునీటిని అందించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఇప్పటికే కాలువల పరిశుభ్రతకు ఖర్చు చేసిన నిధులు విడుదల కాలేదని ఆర్థికంగా ఇబ్బందులు నీటి సంఘ ప్రతినిధులు ఎదుర్కొంటున్నట్లు ఆర్‌డిఒకు శ్రీనివాస్ వివరించానన్నారు. గత ఏడాది కాలంలో పంట కాలువల పరిశుభ్రతకు వెచ్చించిన మా సొంత నిధులు విడుదల చేయాలని ఆర్‌డిఒకు వివరించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఆర్‌డిఒ సానుకూలంగా స్పందించారని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి పాత బకాయిలతో పాటు కొత్త నిధులు విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా సహకరిస్తూ ఈ డస్ట్ బిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీలలో రాజ్ తరుణ్ ప్రతిభ

ప్రజాశక్తి - అల్లవరం

భీమవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ర్యాపిడ్ చెస్ పోటీలలో ఎలువల్లంక గ్రామం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి గంటా రాజ్ తరుణ్ అండర్-09 కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించాడు. జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ తాడి వెంకట సురేష్ తదితరులు రాజ్‌తరుణ్‌ను అభినందించారు.

చీరలు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

సత్య సాయి సేవా సంస్థ విశాఖ వారి ఆధ్వర్యంలో 800 మంది వృద్ధులకు, వికలాంగులకు, పేదలకు దుప్పట్లు, చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. ట్రస్ట్ అధినేత శివకోటి మధుసూదనరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుంచి తమ బృందం 50 మంది సభ్యులతో విశాఖ నుంచి ద్రాక్షారామం వచ్చి పేదలకు సేవ చేయడం మా అందరికీ ఆనందంగా ఉందని తెలిపారు. ద్రాక్షారామం బెస్తావీధి లో తమ బృందం స్వయంగా భోజనం వండి ప్యాకింగ్ చేసి వచ్చిన వారందరికీ పంపిణీ చేశామని వివరించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ పి.సుజాత దంపతులు విచ్చేశారు. సంస్థ ప్రతి రోజూ విశాఖపట్నం లో కెజిహెచ్ వద్ద 500 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాట్ల అప్పారావు, నాగేశ్వరరావు, మాకం కామేశ్వరరావు, విసా ప్రగడ కృష్ణమూర్తి, మాకం పద్మావతి, యాట్ల రోజారాణి, విజయ, యాట్ల లక్ష్మీ, మాకం లక్ష్మీ , ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

జయలక్ష్మికి ఘన సన్మానం..

ప్రజాశక్తి - యానాం

కర్ణాటక రాష్ట్రానికి చెందిన బాల ప్రతిభావంతురాలు నరసింహాదేవర జయలక్ష్మిని సోమవారం ఘనంగా సత్కరించారు. నాలుగేళ్ల వయస్సులోనే శ్లోక రచన ప్రారంభించిన జయలక్ష్మి ఇప్పటివరకు సుమారు 700కు పైగా శ్లోకాలను రచించి ప్రతిభను చాటుకుంది. ఈ నేపథ్యంలోనే స్థానిక రీజన్సీ పాఠశాల ఆవరణలో గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాగాబట్ల సుబ్రహ్మణ్యం ప్రోద్బలంతో ఆమెను ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాదరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. జయలక్ష్మి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మధునాపంతుల సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాట్ల దేవదానం రాజు, మధునాపంతుల బుచ్చి రామశాస్త్రి, పి.మార్తాండ ప్రసాద్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ అంకిత్‌కుమార్, ఎస్‌పి వరదరాజన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగ సుందరం, ఎస్‌ఐ పునీత్ రాజ్, హంసాని రాము, కెఎల్‌వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

21న పోలియో చుక్కలు

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 21వ తేదీన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్య శాఖ అధికారి టి.రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కల కొరకు సమీప ప్రాంతాల ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలున్న పోలియో చుక్కలు పిల్లలకు వేయించవచ్చన్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

ఐసిడిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల అనార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక మెట్టకూరు పిజెఎన్ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంసాని రవికుమార్ బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే మానసిక, శారీరక అనార్థాలను వివరించారు. ఎవరైనా బాల్యవివాహాలకు పాల్పడితే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబరు 1098 లేదా 0884-2951098కి కాల్ చేసి చెప్పాలని సూచించారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న తోట రాజు

వృద్ధులు, మహిళలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - యానాం

కనకాలపేటలోని జమ్ముబడవ, దొమ్మేటిపేట, తదితర గ్రామాలకు చెందిన వృద్ధులు, మహిళలకు ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు సోమవారం సుమారు 300 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి పేర్రాజు, మున్నా, పెసింగి బాబీ,జనిపిల్లి వెంకన్న బాబు, శివకృష్ణ, భాస్కర, శ్రీనివాస్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఇన్సూరెన్స్, నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం

ఆగస్టు 22వ తేదీన దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్-3 పరిధిలో ఓఎన్‌జిసి గ్యాస్ పైప్ లైన్ లీకేజ్‌తో సమీప ప్రాంత ప్రజలకు హెల్త్ ఇన్సూరెన్స్, నష్ట పరిహారం చెల్లించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఢిల్లీలో చమురు సంస్థల ప్రతినిధులకు 8 డిమాండ్లతో కూడిన అంశాలను వివరించినట్లు ఆయన సోమవారం స్థానిక మీడియాకు వెల్లడించారు. సిఎం రంగస్వామి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాన్ని పంపించామన్నారు. 60 రోజులుగా దరియాలతిప్ప, సీతారామ నగర్, బాలయోగి కాలనీ, దొమ్మటి పేట ప్రజలు ధర్నాను కొనసాగిస్తున్నారని వివరించినట్లు చెప్పారు. గ్యాస్ లీకేజ్‌తో మత్స్యకారుల సంపద భారీగా నష్టపోయిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఆయా డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

28న జాబ్ మేళా..

ప్రజాశక్తి - యానాం

వికాస్ సంస్థ ద్వారా ఈనెల 28న యానాంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పెండెం సూర్యప్రకాష్ తెలిపారు. సుమారు 40 కంపెనీలు ప్రతినిధులు నిరుద్యోగ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 15 నుంచి యానాం ఓల్డేజ్ హోమ్ వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ట్రాప్ కెమెరాలు అమరుస్తున్న అటవీశాఖ అధికారులు

పులుల ఆచూకీ లభించలేదు : అధికారులు

ప్రజాశక్తి- గోపాలపురం

భీమోలు మెట్టపై పులుల ఆచూకీ ఇంకా లభించలేదని, డ్రోన్ సాయంతో విస్తతంగా గాలింపు చర్యలు చేపడతామని అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ ఎన్.దావీదు రాజు తెలిపారు. సోమవారం ఎఫ్‌బిఒ వై.శ్రీను రెస్క్యూ టీము భీమోలు మెట్టపై పులుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు పట్టారు. పులులను చూసిన నాగరాజు, రామకృష్ణ అనే వారిని ప్రశ్నించగా పెద్దపులి తన పిల్లతో కలిసి రావడం స్పష్టంగా చూశామని వారు తెలపడంతో అధికారులు గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేశారు. ఆరు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు దావీదు రాజు తెలిపారు. ఆ ట్రాప్ కెమెరాలలో పులులకు సంబంధించి ఎటువంటి దశ్యాలు నమోదు కాలేదని తెలిపారు.

పిజిఆర్ఎస్‌లో 180 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో డిఆర్ఒ టి.సీతారామ్మూర్తి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపించడమే లక్ష్యంగా పని చేస్తోందని, అందుకు అనుగుణంగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి స్థాయి జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని సూచించారు. అర్జీల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలను ఐవీఆర్ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయిలో సమీక్షిస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల పనితీరును అంశాల ప్రాతిపదికన విశ్లేషణ చేసి, నిర్లక్ష్యం వహించినా లేదా సరైన సమాచారం ఇవ్వని అధికారులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. **రాజమహేంద్రవరం సిటీ** అర్జీల పరిష్కారంపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎంహెచ్‌ఒ వినూత్న పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-కొవ్వూరు

కొవ్వూరు ఎన్‌టిఆర్ క్రీడా ప్రాంగణంలో అల్లూరి వెంకటేశ్వరరావు వాలీబాల్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 వాలీబాల్ బాల బాలికల శిక్షణా శిబిరం నిర్వహించామని క్యాంప్ ఇన్‌ఛార్జి కొయ్యల ప్రసాద్ తెలిపారు. 12 మంది బాలురు, 12 మంది బాలికలు శిక్షణ పొందారన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా తరపున ఈ నెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆడతారని తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల కర్తవ్యం

ప్రజాశక్తి రాజమహేంద్రవరం సిటీ

శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల కర్తవ్యమని, పోలీసు శాఖలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టంగా భావించి భావించి తమ విధులు నిర్వర్తించాలని ఎస్‌పి డి.నరసింహకిషోర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా ఎంపికైన 83 మంది ఎస్‌సిటిపి కానిస్టేబుళ్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఎస్‌పి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి శారీరక పరీక్షలు, రాత పరీక్షలు అన్నింటిని విజయవంతంగా పూర్తి చేసి ఈ స్థాయికి చేరుకున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ అనంతరం మెరుగైన సేవలు అందించి, పోలీసు శాఖపై గౌరవం పెంచాలని సూచించారు. తమకు కేటాయించిన శిక్షణా కేంద్రాల్లో ఎటువంటి ఆటంకాలూ లేకుండా విజయవతంగా పూర్తి చేసుకొని జిల్లాకు చేరుకోవాలని సూచించారు.

మల్లికార్జున్ ఖర్గేను కలిసిన గౌతమ్

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎఐసిసి ఎస్‌సి విభాగం జాతీయ కో ఆర్డినేటర్‌గా ఇటీవల నియమితులైన జంగా గౌతమ్ ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను మర్యాదపూ ర్వకంగా కలశారు. ఢిల్లీలో ఆదివారం జరిగిన ఓటు చోరీ గద్దీ చోడ్ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఖర్గేను జంగా గౌతమ్ కలుసుకొని ఎస్‌సి విభాగంలో జాతీయ కోఆర్డినేటర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఖర్గే ఆదేశించినట్లు గౌతమ్ తెలిపారు. రాజ్యాంగాన్ని తీసి వేసేందుకు బిజెపి కుట్రలు చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ నేతత్వంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో దళితులను భాగస్వామ్యం చేసేందుకు కృషి చేయాలని ఖర్గే తెలిపారన్నారు.

వ్యర్థాలను నివారించేందుకు చర్యలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కాలవల్లోకి వదులుతున్న వ్యర్థాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని తూర్పు డెల్టా ఛైర్మన్ మొరాలశెట్టి సునీల్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఇరిగేషన్ మంత్రి కార్యాలయ ఓఎస్‌డి సుబ్బరాజుతో చర్చించినట్లు ఆయన స్థానిక మీడి యాకు తెలిపారు. పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ, డెల్టా పరిధిలో ఉన్న లాకు లకు మరమ్మతులు, చేపల చెరువులు, ఇండస్ట్రియల్ నుంచి పంట కాలువల్లోకి వదులు తున్న వ్యర్థాల నియంత్రణ వంటి అంశాలపై ఆయనతో చర్చించినట్లు వెల్లడించారు.

ఎండోమెంట్ స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

ఎంతో మంది దాతలు పేద ప్రజలకు, వృద్ధులకు సేవ చెయ్యాలనే ఆలోచనతో రూ.కోట్ల విలువైన ఆస్తులను ధర్మాదాయ, దేవాదాయ శాఖకు ధారాధత్తం చేశారని అటువంటి ఆస్తుల్లో కొంత మంది చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేస్తున్నారని సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక ఎవి.అప్పారావు రోడ్డులోని గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ స్థలంలో కల్లు వ్యాపారం చేస్తున్న సంఘటనను చూసి ఆయన అసహనం వ్యక్తం చేశారు. గౌతమీ జీవ కారుణ్య సంఘం ఛైర్మన్ వర్రే శ్రీనివాసరావుతో కలిసి ఎంఎల్‌ఎ ఆస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాధాయ స్థలాలు, ఆధ్యాత్మిక స్థలాల్లో ఆయా ధార్మిక స్థలాలో చట్ట విరుద్ధ వ్యాపారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ ఆస్థి చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని అధికారులను సూచించారు.

అధికారం లేకపోయినా వైసిపి అరాచకాలు

ప్రజాశక్తి రాజమహేంద్రవరం సిటీ

వైసిపి అధికారంలో లేకపోయినా ఆ పార్టీ నాయకుల అరాచకాలు ఆగలేదని ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు విమర్శించారు. సోమవారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో వైసిపి ఆగడాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, మహిళలపై దాడులు చేసే పరిస్థితికి దిగజారారని విమర్శించారు. మార్గాని భరత్ అనుచరుడు సుభాన్ వల్ల తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని మహిళలు ప్రెస్‌మీట్ పెట్టి ఆవేదన వ్యక్తం చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందన్నారు. ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ భరత్‌లో మార్పు రాలేదని, అందుకు గల కారణాలను గుర్తించుకుంటే మంచి జరుగుతుందని సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ, నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, బేసరి చిన్ని ఎంఎస్‌రావు, అనసూరి శ్రీనివాస్, స్వాతి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ రాణి సుస్మిత

ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కొవ్వూరు

పిజిఆర్ఎస్ అర్జీదారులు తమ ఫిర్యాదులను 1100 మీకోసం కాల్ సెంటర్ ద్వారా నమోదు చేసుకోవచ్చని కొవ్వూరు ఆర్‌డిఒ రాణీ సుస్మిత తెలిపారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ ద్వారా మొత్తం 17 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా సులభంగా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 1100 కాల్ సెంటర్ ద్వారా నమోదు చేసిన అర్జీల స్థితిగతులను కూడా తెలుసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌సి, తహశీల్దార్ పి.అచ్యుత కుమారి, వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు సేవలు అజరామరం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం, తాళ్లపూడి

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం, తృణప్రాయంగా అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు అజరామరమని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. సోమవారం శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎంహెచ్‌ఒ వినూత్న పాల్గొన్నారు.

తాళ్లపూడి బస్టాండ్ సెంటర్‌లో వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద గల పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. పైడిమెట్ట పాఠశాలలో హెచ్ఎం దున్న దుర్గారావు శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాళ్లపూడిలోని శ్రీవిజేత స్కూల్లో హెచఎం డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యండపల్లి శేఖర్, గోకవరపు మాణిక్యం, అప్పన చంద్రగుప్త, జి.రవి, జి.భాస్కరం, టిఎన్‌బి.గుప్తా, కె.చిన్న, ఎ.జగదీష్, ఎ.అనిల్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE KAKINADA
F.D.P.No. 1223/2018 in O.S.No. 83/2006

Between:-
Damu Rajyalakshmi and Others ...Petitioners-Plaintiffs
And
Mangu Sriramarao and Others ...Respondents-Deffendants

To:-
R10. Sunkara Srinivasa Rao S/o Rangayya, Age 48 years, business, D.no. 27-04-14,Temple Street, Kakinada.
R11. Sunkara Anupama W/o Srinivasa Rao, Age 44 years, business,D.no.27-04-14,Temple Street, Kakinada.
R12. Sayyed Jilani S/o Sayyad Moosa, Age 38 years, D.no. 3-15B-17a,Racherlapeta, Panduranga Temple Street, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 10,to12 రెస్పాండెంట్స్ అయిన మీకు F.D.P.No. 1223/2018 లో శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాల యాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.22-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
తాడిమళ్ళ వెంకట రమణమూర్తి
శ్రీమతి తాడిమళ్ళ రాజరాజేశ్వరి
న్యాయవాదులు, కొవ్వూరు
సెల్.9963383555

పాస్ పోర్ట్ పడిపోయినది

నా పేరు పితాని రాము, తండ్రి: నాగేశ్వరరావు తొండవరం గ్రామం, అంబాజీపేట మండలం డోర్ నెంబర్ 2-104 ,10-11-2025 తేదీన నా పాస్‌పోర్ట్ జిరాక్స్ తీసుకునేందుకు మా ఇంటి వద్ద నుండి అంబాజీపేట వెళ్లే మార్గంలో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ **నెం.R4547407** పడిపోయినది. దయచేసి దొరికిన వారు నా అడ్రసుకు పంపించ కోరుచున్నాము.

పితాని రాము
తండ్రి నాగేశ్వరరావు
ముహూర్తాల చెరువు
తొండవరం గ్రామం అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9912912699

CHANGE OF NAME

I **KAKARA JAYALAKSHMI** W/o Venkatarao Resident of Door no 3-109,Sakhinetipalli Village & Mandal, Dr.B.R.Ambedkar konaseema District, A.P.Have changed my name from **NALLI JAYALAKSHMI** (old name) to **KAKARA JAYALAKSHMI** (new name). Hence after all my documents (passport.....etc)and correspondence will continue with my new name **KAKARA JAYALAKSHMI.**

LOST OF MY ORIGINAL PASSPORT

On 13-12-2025 at about 11 AM while I was proceeding towards the colour xerox centre from my house D.No. 82-16-50, Barma Colony, Rajamahendravaram to Gandhipuram-3, Rajamahendravaram by my motor cycle as a Pillion ridor along with my Original Passport bearing No. **A 3781664** issued by the passport office at Hyderabad **on 11-09-1997** when I reached the colour xerox centre, Gandripuram-3, Rajahmundry I found missing the same. I request the public to believe the same to me if it will be traced.
Rajahmundry, Dt.14-12-2025

PUTRA DIVAKRUPA
Cell: 80089 15474

CHANGE OF NAME

I, **SHAIK FATIMA ZAHERA,** W/o. Shaik Mohamad Basha, D.No. 13-15-60/2, Kotilingala Peta, Sathram Veedhi, VTC: Rajahmundry Urban, E.G.District, A.P., Pin: 533101, I have changed my name from **TANGETI VENKATA LAXMI** (Old Name) to **SHAIK FATIMA ZAHERA** (New Name). Hence forth Iam being called **SHAIK FATIMA ZAHERA,** W/o. Shaik Mohamad Basha, for all purpose.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు
O.S.No.171/2004

కోయ మాధవరావు ...వాది
మరియు
కోయ లక్ష్మీబాయి వగైరాలు ...ప్రతివాద్లు
టు.
7. కోయ మధుసూదన ప్రసాద్ S/o. (లేటు) సుబ్బారావు, C/o. Padma Nursing Home, Near Menta Vari Satram, Powerpet, Eluru.
8. కోయ శ్రీనివాసరావు S/o. (లేటు) సుబ్బారావు, C/o. Padma Nursing Home, Near Menta Vari Satram, Powerpet, Eluru.
9. ముత్యాల పద్మజ W/o. రామసుబ్బారావు, Gandredu Gollalamamidada Mandal, E.G.Dt.

పై నెంబరు దావాలో 7 టు 9 ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమనులు పంపించు చున్ననూ మీరు బుద్ధి పూర్వముగా తీసుకొనకుండా నిలువరించుచున్నందున శ్రీ కోర్టువారు సబ్స్టి ట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయమని ఆర్డరు వేసినందున, యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది.కావున **ది.31-12-2025**వ తేది ఉదయం **గం॥10.30ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమగును.

వాయిదా తేది.31-12-2025

MADDIPATI SRINIVAS
Advocate,Kovvur.
Cell.9346650165

నోటీసు
మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.353/2024, I.A.No.719/2017 in O.S.No. 11/2016

Between:-
చొప్పిర్ల సునీల్ రాఘవేంద్ర స్వామి అండ్ అనదర్స్ ...పిటీషనర్స్/వాదులు
మరియు
చొప్పిర్ల సుబ్బరాజు అండ్ అనదర్స్ ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు.
రెస్పాండెంట్.21
గొనెల ఫాల్గుణరావు తండ్రి(లేటు)వెంకటరావు, హిందు వయస్సు 45సం॥లు గ్రామపంచాయితీ ఆఫీసు దగ్గర సర్పవరం గ్రామం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

డిఫాల్ట్ ఆర్డర్‌ను సెట్ అసైడ్ చేయమని దాఖలు చేసిన పై నెంబరు పిటిషనులో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నాందున పై కోర్టు వారి ఆదేశం ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నంబరు గల పిటిషను **16-12-2025**వ తేదీను వాయిదా అయివున్నది. కావున ఆరోజు ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టువారి ఎదుల మీరు స్వయముగా కాని, ఒకీలు ద్వారా కాని హాజరు అయ్యి పై పిటిషనులో మీకేమయినా ఆక్షేపణలు వుంటే తెలియచేయవలెను. లేనిచో పై పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయడం అయినది)
పి.వి.ఎస్.ఆర్.మూర్తి
అడ్వకేట్
పిఠాపురం కుంచివారి వీధి, పిఠాపురం
ది.28-11-2025 సెల్.9848006149

పురపాలక సంఘ కార్యాలయము, పిఠాపురం
ఆర్.ఓ.సి. నెం.2039/2011-A1, తేదీ.15-12-2025

బహిరంగ వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘమునకు 2025-2026 సంవత్సరమునకు సంబంధించి మున్సిపల్ కళ్యాణ మండపము నెలవారి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై 3 సంవత్సరములు పాటు లీజుకు ఇచ్చు నిమిత్తం తేదీ.22-12-2025 న అనగా సోమవారం మధ్యాహ్నం 3.00లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. కావున ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొని లీజును పొందగలరు.

వ. నెం.	లీజు వివరములు	ముందుగా చెల్లించవలసిన సొమ్ము	సాల్వెన్సీ విలువ	చెక్కులు
1	మున్సిపల్ కళ్యాణమండపం	5.00 లక్షలు	2,00,000/-	2 ఖాళీ చెక్కులు

షరతులు:
1. ఈ వేలం వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు క్రింది సంతకముదారులకు పూర్తి అధికారము కలదు.
2. కౌన్సిల్ వారి నిర్ణయమునకు లోబడి మాత్రమే మీకు ఉత్తర్వులు జారీ చేయబడును.

సం/- **కమిషనరు,** పిఠాపురం పురపాలక సంఘం

పురపాలక సంఘ కార్యాలయము, నిడదవోలు
ఆర్.ఓ.సి. నెం.13/2025/ఇ1, తేదీ.15-12-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ. 18.22 లక్షల అంచనాల విలువ గల 4 పనులు చేయుటకు 7 రోజుల కాలపరిమితి కలిగిన షార్ట్ టెండరును, మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ. 23.63 లక్షల అంచనాల విలువ గల 2 పనులు చేయుటకు 14 రోజుల టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.13-12-2025 సాయంత్రం గం॥ 03.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.29-12-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.29-12-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండరు తెరచుట : తేది.29-12-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

పై తెలిపిన పనులలో షార్ట్ టెండరు

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.13-12-2025 సాయంత్రం గం॥ 03.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.20-12-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.20-12-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండరు తెరచుట : తేది.20-12-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

సం/- **శ్రీమతి టి.ఎల్.పి.ఎస్.ఎస్.కృష్ణవేణి**
కమిషనరు
నిడదవోలు పురపాలక సంఘము

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావుపేట, కాకినాడ - 533 004

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు 2002.)

ఋణగ్రహీత : (1) శ్రీ కొరిపెల్ల విజయ భాస్కరరావు, తండ్రి : సత్యనారాయణ, డోర్.నెం. 2-6, పాణింగపల్లి గ్రామం, కె. గంగవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, **(2) శ్రీమతి కొరిపెల్ల కృష్ణకుమారి,** భర్త : భాస్కరరావు, డోర్.నెం. 2-6, పాణింగపల్లి గ్రామం, కె. గంగవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

అకౌంట్ నెంబర్ : హౌసింగ్ లోన్ 30895983349, బ్రాంచ్ : భారతీయ స్టేట్ బ్యాంక్, రామచంద్రపురం బ్రాంచ్, రామచంద్రపురం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

చెల్లించవలసిన మొత్తం : హౌసింగ్ లోన్ అకౌంట్: 30895983349నకు రూ.1,06,348/- (రూపాయల ఒక లక్షల ఆరువేల మూడువందల నలభైఎనిమిది మాత్రమే) ది. 23-09-2025 వరకు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఇతర ఖర్చులు.

డిమాండ్ నోటీస్ తేది : 23-09-2025

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, కె. గంగవరం మండలం, ద్రాక్షారామం సబ్ రిజిస్ట్రీ పాణింగపల్లి గ్రామ పంచాయతీ ఏరియా, పాణింగపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం. 55-5, డోర్ నంబర్ 4-62 దగ్గర, మొత్తం ఎ.2.74 సెంట్ల స్థలములో దక్షిణం వైపు ఎ.1.59 సెంట్లలో మధ్యస్తమైన ఎ.0.53 సెంట్ల విస్తీర్ణంలో వాయువ్యములో గల 181 చ॥గ॥ల స్థలం మరియు అందరి ఆర్.సి.సి. భవనం. డాక్యుమెంట్ నెం.3445/2008, తేది 8-12-2008 గల. కరిపెల్ల సత్యనారాయణగారి కుమారుడు కొరిపెల్ల విజయ భాస్కర రావుకు చెందినది.

సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం) : తూర్పు : 28'6" కమ్మ లక్ష్మినారాయణ గారి స్థలం. **దక్షిణం :** 58'0" కొరిపెల్ల విజయభాస్కరరావుగారి స్థలం; **పడమర :** 27'6" రోడ్డు; **ఉత్తరం :** 58'0" కమ్మ లక్ష్మి నారాయణ గారి స్థలం

పైన ఉదహరించిన పేరు గల ఋణగ్రహీత భారతీయ స్టేట్ బ్యాంక్, రామచంద్రపురం బ్రాంచ్, రామచంద్రపురం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి హౌసింగ్ లోన్ / టెర్మ్ లోన్ పొందియున్నారు. హామీలు / స్థిరాస్తుల తనఖాపై హామీదారుల పూచీకత్తుననుసరించి పైన పేర్కొన్న ఋణగ్రహీతకు బ్యాంకు ఋణం ఇవ్వడం జరిగింది. పైన పేర్కొన్న ఋణగ్రహీత బ్యాంకు షరతులు, నిబంధనలను అనుసరించి ఋణము పొందియున్నారు. మరియు సదరు ఋణగ్రహీత సక్రమంగా ఋణము చెల్లించనందున, వారి ఖాతాను NPAగా రిజర్వు బ్యాంకు ఆదేశాలననుసరించి పరిగణించడమైనది. SARFAESI ACT క్రింద జారీ చేయబడిన ఈ నోటీసు ఋణగ్రహీత చిరునామా సక్రమంగా లేనందువల్లను లేక వారు ప్రస్తుత చిరునామాలో లేనందువల్లను లేక ఎలాంటి సమాధానం మీ నుండి అందలేని కారణంగా లేక మీకు పంపబడిన డిమాండు నోటీసును వెనక్కి త్రిప్పి పంపుట వలన ఈ నోటీసు ప్రచురితమైన తేది మొదలుకొని 60 రోజుల వ్యవధిలోగా ఋణగ్రహీత పైన పేర్కొన్న చెల్లించవలసిన అసలు వడ్డీ (అంగీకరించిన వడ్డీ రేటు) మరియు ఇతరత్రా ఖర్చులు, మీ కారణంగా బ్యాంకుకు సంబంధించిన ఖర్చులు అన్నిటినీ అణా పైసలతో సహా బ్యాంకుకు చెల్లించవలెను. లేని పక్షంలో వసూళ్ళ నిమిత్తం ఋణగ్రహీతపై SARFAESI ACT క్రింద తగు చర్యలు తీసుకొనబడతాయి.

తేది : 15-12-2025
ప్రదేశం : కాకినాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా